# ఏకాంతసేవ



వేంకట పార్వతీశ్వర కవులు



సంపాదకులు : **మోదుగుల రవికృష్ణ**

# విషయ సూచిక


| | | | | |
|---|---|---|---|---|
| 1. | మనవి మాటలు | - | మోదుగుల రవికృష్ణ | 5 |
| 2. | కొత్తతలుపులు తెరిచిన కావ్యం | - | వాడ్రేవు చినవీరభద్రుడు | 17 |
| 3. | Introduction | - | P. Ramaswami | 26 |
| 4. | పీఠిక | - | దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి | 30 |
| 5. | ఏకాంతసేవ | | | 38 |

అనుబంధం

| | | | | |
|---|---|---|---|---|
| 1. | బాలాంత్రపు వేంకటరావుగారు | - | ఆరుద్ర | 81 |
| 2. | నా స్మృతి పథంలో | - | ఆచంట జానకీరామ్ | 86 |
| 3. | వేంకట పార్వతీశ్వర యుగం | - | దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి | 89 |
| 4. | ఏకాంతసేవ - కావ్య వైశిష్ట్యము | - | చిల్లర శేషగిరిరావు | 93 |
| 5. | మధురభక్తి కవిత్వము | - | సి. నారాయణరెడ్డి | 101 |
| 6. | జీవాత్మ పరమాత్మల ప్రణయానుసంధానం ఏకాంతసేవ | - | బాలాంత్రపు రజనీకాంతరావు | 103 |
| 7. | జంటకవుల 'ఏకాంతసేవ' | - | నండూరి పార్థసారథి | 110 |
| 8. | ఏకాంతసేవ | - | ఓలేటి పార్వతీశం | 113 |

## ఏకాంతసేవ

నామెలంగుతోఁట నామాటలోఁ దేట
నావరాలకొంగు నావెలుంగు
నావయాళి తేప నాచూపులోఁబాప
నిలుచుఁగాక! తన్నుఁ గొలుచుదాఁక

1

ప్రకృతి యదియేమొ రాగసంపన్న మయ్యె
భావ మదియేమొ యానందభరిత మయ్యెఁ
జిత్త మదియేమొ ప్రేమసంసిక్త మయ్యె
దేహ మదియేమొ సాత్వికాధీన మయ్యె
విభుని శ్రీపాదములఁ గొల్చు వేళయేమొ?
రమణు నేకాంతసేవకు సమయ మేమొ?
చిమ్మచీకటిలో వెల్గు చిగురు లెత్త
మోడుఁగన్నులలోఁ దెల్వి మొనలు దేర
హృదయకేదారమునఁ గోర్కు లిగురు వెట్ట
భావసహకారమునఁ బ్రేమ పల్లవింప
వరమనోహరపంచమ స్వరము నెత్తి
పాడవేమమ్మ కోకిలా! పాడవేమె?

2

అలరునెమ్మేనఁ జందన మలఁదినట్లు
కనులఁ గపురంపుఁ గాటుక నునిచినట్లు

చెవుల నమృత రసంబును జేర్చినట్లు
జిహ్వపైఁ దేనెసోనలఁ జిలికినట్లు
ఘ్రాణములఁ గమ్మతావులు గ్రమ్మినట్లు
ఆత్మ కేమేమొ యుద్బోధ మగుచునుండెఁ
బ్రాగ్బహిర్ద్వార ఘంటారవంబుతోడ
మింటి ఘంటారవంబులు మేళగించె
ఘనతరంబైన యుదయరాగంబుతోడ
నాత్మరాగ ప్రభాపుంజ మైక్యమయ్యె
భావవిద్యుల్లతా ప్రదీపంబుతోడ
భానుదివ్య ప్రభారాశి లీనమయ్యెఁ
ప్రముదిత ప్రాణపవనాంకురములతోడ
సలలితోదయపవనముల్ సంక్రమించె
విభుని శ్రీపాదములఁ గొల్చు వేళయేమొ?
రమణునేకాంత సేవకు సమయ మేమొ?
స్వరలహరిలోన నమృతంపుఁ దరఁగ లెగయఁ
జల్లఁగా రాగవల్లరి పల్లవింప
వరమనోహరపంచమ స్వరము నెత్తి
పాడవేమమ్మ కోకిలా! పాడవేమె?

3

గగనకల్లోలినీ తరంగప్రభూత
మృదుమృదంగారవంబుతోఁ బదనుపఱిచి
భ్రమరసుందరి పద్మాసనమున నుండి
హాయిగా నప్పుడే శ్రుతి వేయుచుండె
శ్యామసుందరమోహన జలదమూర్తి
ఎచటఁ గన్నుల బడియెనో యేమొకాని
యప్పుడే వింతగాఁ బురి విప్పుకొనుచు
నెమ్మి నెఱజాణ నృత్యంబు నెఱపుచుండె,

భ్రమసి యటుఁజూచి యిటుఁజూచి తమకమదరఁ
గలికి పలుకుల గొరవంక కులుకులాఁడి
వింతయొయ్యారమునఁ జెవి చెంతఁజేరి
చిలుకచెలితోడ నేమేమొ చెప్పుచుండె
విభుని శ్రీపాదములఁ గొల్చు వేళయేమొ?
రమణు నేకాంతసేవకు సమయమేమొ?
గళము సవరించుకొని నూత్నగతులు మెఱయ
లోకమోహనుమీఁది సుశ్లోకములను
వరమనోహరపంచమ స్వరము నెత్తి
పాడవేమమ్మ కోకిలా! పాడవేమె?

4

ఏదొ విద్యుత్ప్రభాపుంజ మిపుడు దోఁచె
నేదొ భవ్యవాద్యస్వన మిపుడు దోఁచె
నేదొ సుకుమారమారుత మిపుడు దోఁచె
నేదొ దివ్యపరీమళ మిపుడు దోఁచె
గనులు తమకించె హృదయంబు కదలఁబాఱె
మేను పులకించెఁ బ్రాణంబు లీనమయ్యె
విభుని శ్రీపాదములఁ గొల్చు వేళయేమొ?
రమణు నేకాంతసేవకు సమయమేమొ?
అలరుఁ గెందమ్మి కొలనిలోఁ జలువనీటఁ
బావన స్నాన మొనరింపఁ బోవుదాఁక
శ్రీమనోహరు పాదాభిషేకమునకు
దివ్యతమతీర్థకలశంబుఁ దెచ్చుదాఁకఁ
బ్రభుని బూజించుటకు మృదుపత్రములను
గాంచనసుమంబులను సేకరించుదాఁకఁ
బ్రాణవిభునామ మంత్రజపంబునందు
మగ్ననగుదాఁక నా మేను మఱచుదాఁక

వరమనోహరపంచమ స్వరము నెత్తి
మధురముగ మార్దవంబుగా మంజులముగ
మానసానందకరముగా మంగళముగఁ
పాడవేమమ్మ కోకిలా, పాడవేమె!

కల్యాణగీతిలోఁ గలకంఠి చొక్కెఁ
బ్రణయ గానంబులో భ్రమరిక చిక్కె
నానందవార్ధినే నవశనై యుంటిఁ
గరుణింపవే యింకఁ గల్యాణమూర్తి!

**వ్యాఖ్య :**

ప్రకృతిని నాయికనుగా చిత్రించినపుడు ఆ నాయిక నాయకుడయిన పురుషోత్తమునితో పాటు కవులు నిరూపింప పూనుకొన్న శృంగార రసానికి ఆలంబన విభావం అవుతుంది. ఆ నాయిక భావశబలతకు కారకమైన ప్రాభాత ప్రకృతి, ఉద్దీపన విభావం అవుతుంది. అంటే శృంగార రసానికి ఆలంబనలయిన పాత్రల ప్రవర్తనకు ఆలవాలమయిన రంగస్థలి ఉద్దీపన విభావం. కోకిలా, తుమ్మెదా వంటివి సహకార పాత్ర లవుతాయి. నాయికా, నాయకుడూ, పాత్రలూ, వారు వర్తించే రంగస్థలీ ఇన్ని ఉపాధుల భిన్నత్వంలో ఏకత్వం ద్వారా అద్వైత భావం అంటే ఇదే అని తెలిస్తే పులకింత కలుగుతుంది!

5

నీ మనోహరమూర్తి నిశ్చలభక్తి
ధ్యానంబు సేయుచుఁ దన్మయత్వమున
నేకాగ్రదృష్టితో నేనున్న వేళ
నీవె లోకంబుగా నేనున్న వేళ
నీవిలాసంబులు నీయొయారములు
నీనర్తనంబుల నేర్పులు చూపి
విభ్రాంతిలో ముంచివేయుట నీకు
ముచ్చట యయ్యెనే మోహనాకార!

6

అన్యం బెఱుంగని యసహాయనౌట
మనసు నిల్పఁగలేని మానినినౌటఁ
ప్రేమ దాఁపఁగలేని ప్రేయసినౌట
నెదుట నున్నట్టి ప్రాణేశ్వరు నిన్నుఁ
గౌఁగిలింతమటన్న కౌతూహలమునఁ
దరిఁజేరవచ్చుటే తప్పుగాఁ దలఁచి
దీనురాలిని నన్ను దిగనాడి చనుట
ప్రియముగాఁ దోఁచెనే ప్రేమస్వరూప!

7

నిన్నాత్మ భావించి నిరుపమ రక్తి
నీ మీఁది గానంబు నేఁజేయువేళ
నా గళస్వనము వీణాసుస్వరంబు
లీలమై నొకరీతి లీనమైనపుడు
సుస్వరంబులలో విశుద్ధభావంబు
గలసి రాగంబులోఁ గళదేఱినపుడు
నాలోని నిర్మలానందైక రసము
నీ ప్రేమరసములో నిండినయపుడు
నిలువెల్లఁ బులకింప నెమ్మేను మఱచి
నిదురలో హాయిగా నేనున్న యపుడు
ఎఱుగఁకుండ వచ్చి యేమేమొ చేసి
ప్రణయసమాధికి భంగంబుఁ గూర్చి
కలకలనవ్వుచుఁ గనుఁబ్రామి చనుట
యాటగాఁ దోఁచెనే యాత్మేశ నీకు!



ఆరుద్ర

## అనుబంధం - 1

# బాలాంత్రపు వేంకటరావు గారు

**- ఆరుద్ర**

గండుకోయిల, పండువెన్నెల, పిల్లతెమ్మెర, గడుసు తుమ్మెద, మలయానిలం, విరహానలం, పువ్వుతేనెలు, చిగురాకు జొంపాలు మొదలైనవి ఆంధ్ర పద్య సాహిత్యంలో మూడు పుష్కరాల కిందట పుష్కలంగా దొరుకుతూ ఉండేవి. గద్య సాహిత్యంలో అపరాధ పరిశోధకుడు అరిందముడు, అమానుష కృత్యాలు చేసే ఫూల్ సాహేబు, భయంకర నారీపిశాచిని జుమీలియా వంటి పాత్రల్లో మరకత మంజూషలు, రహస్యగోపనాలు, ప్రతిజ్ఞా పాలనాలు మొదలైనవి విచ్చలవిడిగా తిరుగుతూ ఉండేవి. పద్య సాహిత్యంలో అంత లలిత లలితమైన వస్తుచయాన్నీ, గద్యసాహిత్యంలో యింత భయదభీకరమైన ఉగ్రసామాగ్రినీ దేశపు నాలుగు చెరగులకూ, నాలుగు చేతులా అందచేసినవారు శ్రీ వేంకట పార్వతీశ్వరకవులు.

ఈ జంట కవులలో పేరునుబట్టీ, వయస్సును బట్టీ మొదటివారు శ్రీ బాలాంత్రపు వేంకటరావుగారు. చెట్టంత మనిషి చేతికర్ర ఊపుకుంటూ పిఠాపురం వీధుల్లో నడిచి వెళ్లుతూంటే, 'ఈయనే వెంకట్రావుగారు' అని చూస్తున్న వాళ్ళకు వీస్తున్న గాలిసైతం విశదపరచగలదు. ఆ ప్రాంతపు ప్రకృతికి వారంతా సుపరిచితులు. వయస్సు వాలిపోతున్నా, మనస్సు, మనిషి నిటారుగానే నిలబడి నిలకడగా కనబడి, నిండుగా నిమురుతున్నట్టు మాట్లాడి ఆప్యాయత కుమ్మరిస్తే ఆయనే వేంకట్రావుగారని అపరిచిత వ్యక్తులు సైతం గుర్తించగలరు.

తిన్నగా తీవ్రంగా చూసేకళ్లూ, చెరిగిపోని వీభూతి లాగ కనబడే తెల్లని బొద్దు కనుబొమ్మలూ, త్రిభుజాకారంలో తీర్చిదిద్దిన ముక్కూ, చుక్కలాగ గుంటపడిన గెడ్డం, అన్నిటికన్నా ఎక్కువగా ఏదో విలక్షణత్వం వెంకట్రావుగారిలో స్ఫుటంగా కనబడతాయి. వారి మనస్సు ఎంత సాత్వీకమైనా, ఒక కంట్లో రాజసం, ఒక కంట్లో తామసం ఏకకాలంలో వెలుగుతూ ఉంటాయి. "కళ్లలో 'కేటరాటు' వుంది. ఏదీ కనబడ"దని చెప్తూనే ఎవ్వరూ



ఆచంట జానకిరామ్

## అనుబంధం - 2

# నా స్మృతి పథంలో... (కొన్ని శకలాలు)

**- ఆచంట జానకిరామ్**

ఇన్నేళ్ళ జీవితంలో ఎన్నివేల పుస్తకాలు చదివానో, ఇంగ్లీషులో తెలుగులో. కాని అవన్నీ ఒక ఎత్తు. ఈనాడు నేను చదివి అనుభవించిన 'ఏకాంతసేవ' ఒక ఎత్తు! సూర్యోదయపు వేళ సింహాచలం కొండ ఎక్కుతూ రాత్రి కురిసిన మంచు నిలిపిన వెండి ముత్యాలతో మెరిసిపోయే పోక మొక్కల మధ్య 'ఏదొ విద్యుత్ ప్రభాపుంజమిపుడు తోచె, ఏదొ దివ్యవాద్యస్వన మిపుడు తోచె' అని ఏకాంతసేవ లోని పంక్తులు అనుకుంటూ తన్మయుడనై పోయేవాడిని.

మహాపండితుడు ఆచంచ వేంకట సాంఖ్యాయన శర్మగారికి 'ఏకాంతసేవ'తో పరిచయం గలిగించిన ఖ్యాతి నాది. మొదట వారితో వాదించాను. ఇదివరకు మన భాషలో లేని క్రొత్తఅందాలను ఈ కావ్యంలో చూపించగలిగాను వారికి. నా వాదనను అంగీకరించడమే గాకుండా ఆ మరునాడు వారి వద్దకు వచ్చిన జనమంచి శేషాద్రిశర్మ గారికి ఈ కొత్తకావ్యాన్ని చదివి వినిపించారు, సాంఖ్యాయన శర్మగారు; అందలి రచనా శిల్పాన్ని, భావసంపదనూ మెచ్చుకుంటూ.

-:-:-

విజయనగరం రావడానికి ముందు రాజమహేంద్రవరంలో ఉన్న మా చెల్లెలిని చూడడానికి వెళ్లాను. అప్పుడే మా బావకు మధుర బదిలీ. వారు ప్రయాణం కోసం సర్దుకుంటున్నారు. అతను తనకు కావలసిన పుస్తకాలన్నీ ఒక పెట్టిలో పెట్టుకుంటున్నాడు. "ఈ పుస్తకం కవులు నాకు ఇచ్చారు. నా కంటే నీకే ఎక్కువ ఉపయోగమేమో నీ దగ్గర ఉంచుకో" అని ఒక చిన్న పుస్తకం ఇచ్చాడు. అతను చెప్పినట్టే నా దగ్గరే ఉంచుకున్నాను కాని పుస్తకం చదువలేదు. పుస్తకాన్ని అసలు చూడకుండా అలా ఉంచేశాను చాలాకాలం. తర్వాత తెలికిచర్ల వెంకటరత్నం ఈ పుస్తకం రచించిన కవులను గురించి చెప్పగా తీసి



దేవులపల్లి కృష్ణశాస్త్రి (1950లో)

*అనుబంధం - 3*

# వేంకట పార్వతీశ్వర యుగం

**- దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి**

"గాన మాతనిది చొక్కం బైన శ్రుతి నాది
సరస మోహన కలస్వనము మాది...
చోద్యముగ బాడు నాతండు చూపులోనె
పట్టి యాడెద నే గనుపాపలోనె" -

- కవిద్వయము, 'కావ్యకుసుమావళి"

శ్రీ బాలాంత్రపు వేంకటరావు గారు, శ్రీ వోలేటి పార్వతీశము గారు - వెరసి శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు.

అన్నదమ్ములు కారు; అంతకన్న దగ్గరవారు.

ఆవేశము వచ్చినప్పుడు ఒకరి కళ్లు అగ్నికణాల్లాగ తళతళ మంటాయి; రెండవ వారి కళ్లు శ్రావణమేఘాల్లాగ తడితడిగా ఉంటాయి. ఒకరిది అధికారపు ధోరణి, రెండవవారిది అనురాగపుసరణి.

ఈ చర్మచక్షువుల కందరాని పొలిమేరలను దాటిపోయిన జీవితేశ్వరి తన అంతరంగములోనే ప్రవేశించి అక్కడ నిండిపోయిన దనిన్నీ, అందువల్ల అనగా స్త్రీ పురుష స్వభావాల సమ్మేళనము వల్ల తన ప్రకృతి సమగ్రసుందరమైన దనిన్నీ, ఒక మహాకవి వ్రాసేడు.

ఆ విధముగా కాకపోయినా, అనవరత సాహచర్యమువల్ల ఈ కవులలో క్రమ క్రమంగా ఒకరి ప్రకృతి ఒకరిని ఆవహించి, ఒకరిలోనికి ఒకరు ప్రవేశించి, ఎవరెటువంటి వారో పరమాప్తుల పరిశీలనం గూడా పసికట్టలేనట్టుగా ఇద్దరూ సమగ్రంగా వికసించి, సరిగ్గా ఒక్కరే, ఒక్క మహాకవే అయి ఊరుకొన్నారు.



చిల్లర శేషగిరిరావు

## అనుబంధం - 4

# ఏకాంత సేవ - కావ్య వైశిష్ట్యము

**- చిల్లర శేషగిరిరావు**

తెలుగుభాషను తమ రచనలతో సుసంపన్నం చేసిన మహాకవుల కోవకు చెందినవారు శ్రీ వేంకట పార్వతీశ్వరకవులు. అసంఖ్యాకంగా నవలలు, నాటకాలు పద్యకావ్యాలు వ్రాసి ఈ శతాబ్ది మొదటి అర్ధ భాగంలో ఆంధ్ర పాఠకులకందించి ఆదరాభిమానాలు పొందిన ధన్యజీవులు వారు.

వారి గ్రంథాలన్నిటిలోనూ ఏకాంత సేవకు ఒక ప్రత్యేక విశిష్టత గౌరవం ఉన్నాయనడంలో సందేహంలేదు. ఏనాడు చదివినా ఎక్కడ చదివినా ఎవరు చదివినా ఏ వేళ చదివినా ఎలా చదివినా రాగయుక్తంగా చదివినా సామాన్యంగా చదివినా రసానుభూతి నందించగల విశిష్ట మధురభక్తి ప్రపూరిత రచన ఏకాంతసేవ.

జీవాత్మతో ఐక్యంగా గోరి, పరమాత్మను పొందే ప్రయత్నంలో అన్వేషణ సాగించి పరమాత్మను పొంది కీర్తించి సేవించి తరించి ఆయనలో ఐక్యంకావడం ఇందులో ప్రధాన ఇతివృత్తం. భావం ప్రధానంగా సాగిన రచన యిది. ఈ రచనకు పీఠిక వ్రాస్తూ శ్రీ పెద్దాడ రామస్వామిగారు శ్రీ దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రిగారు అన్నమాటలు చిరస్మరణీయాలు.

కావ్య వైశిష్ట్యాన్నిగూర్చి శ్రీ రామస్వామిగారిలా అన్నారు.

*Religion may begin in the fear of the Lord, it may pass through the discipline of obedience of laws, it may ripen in to the trusting attachment of the child to the divine mother; but it reaches its climax in the beautitudes of conjugal love in the ecstacies of bridal atonement in the raptures of spousal union, Of such spousal consummation. Ekanta Seva is the most superb and inspired epithalmium.*

ఇక భావకవి సార్వభౌములనదగిన శ్రీ దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రిగారి మాటల్లో చెప్పాలంటే




## అనుబంధం - 5

# మధుర భక్తి కవిత్వము

**- సి. నారాయణరెడ్డి**

మధురభక్తిశాఖ భారతీయ సాహిత్యములన్నిటిలో పూచి, కాచి ఫలించినది. భాగవతము, కృష్ణకర్ణామృతము, గీతగోవిందము సంస్కృతములో మధురభక్తి శాఖకు వెలసిన సుధాకళికలు. మహారాష్ట్రుల 'అభంగ' గీతములలో ఇది కనుపించును. హిందీలో 'మీరాబాయి పదావళి'లో వంగ దేశమున చండీదాసు మున్నగు వైష్ణవ కవుల గీతములలో, రవీంద్రుని 'భానుసింహ పదావళి'లో, ఈ భక్తితత్త్వమే నిర్దేశింపబడినది. చైతన్యుడు తన అవసానదశలో కృష్ణుని వియోగములో కుమిలి కుమిలినట్లు జ్ఞానదేవుడు, తుకారాం మున్నగువారు భగవంతుని వియోగములో తపించిపోయినట్లు ప్రమాణములున్నవి. ఇస్లాము కవులలో హాఫీజు, రూమీ, జామీ మున్నగువారు సైతము జీవాత్మ పరమాత్మల మధ్యగల తాత్త్విక బంధమునే రకరకములుగ గానము చేసిరి. పాశ్చాత్యులు కూడ క్రీస్తును, జీవాత్మను, వరుడుగా, వధువుగా భావించిరి.

తెలుగున అన్నమాచార్య కీర్తనలలో, ఆంధ్రభాగవతములో, క్షేత్రయ్య పదములలో మధురభక్తి పరాకాష్ఠనందుకొన్నది. ముఖ్యముగా భాగవతములోని గోపికా గీతలిందుకు పసిడితునకల వంటివి. నవ్య కవిత్వములో వెలువడిన భక్తికవిత్వమున మధుర భక్తియే అధికమని మనవిచేసితిని. దీని అవతరణకు ఆంధ్ర భాగవతము, క్షేత్రయ్య పదములు, గీతగోవిందము, కృష్ణ కర్ణామృతము మూలప్రభావములు. వీనితోపాటు రవీంద్రుని, 'గీతాంజలి' ప్రభావమును కూడ విస్మరించుటకు వీలులేదు. గోపికాకృష్ణుల ప్రస్తావనయే లేక సూటిగా ప్రభువును ప్రాణేశ్వరునిగా, విశ్వమంతయు ప్రాణవిభుని మందిరముగా; భావించుటలో రవీంద్రుని ప్రభావము, వంగ వైష్ణవ గీతముల ప్రభావము ఉన్నవి. ఇంతకు మించి ఈ విషయమున ఇంగ్లీషు కాల్పనిక కవుల ప్రభావ మిసుమంతయు లేదు.

నవ్యకవిత్వములో మధురభక్తి కవిత్వమునకు వేంకట పార్వతీశ్వరుల 'ఏకాంతసేవ' ప్రతినిధి కావ్యము. ఈ కావ్యము మొదట 1922లోనే ప్రచురింపబడినది. అప్పటికే


బాలాంత్రపు రజనీకాంతరావు

## అనుబంధం - 6

# జీవాత్మ పరమాత్మల ప్రణయానుసంధానం ఏకాంతసేవ

*- బాలాంత్రపు రజనీకాంతరావు*

ప్రపంచ సాహిత్య చరిత్రలో కవిత్వమూ గ్రంథరచనా కలిపి చేసే జంట కవులు చాలా అరుదుగా కనబడుతూ ఉంటారు. ఆంగ్ల సాహిత్యంలో మొదటిసారిగా తెలిసే జంట కవులు బోమా, ఫ్లెచర్ : - వీరిద్దరూ ప్రసిద్ధకవి షేక్స్పియర్‌కు సమకాలికులు. ఫ్రెంచి సాహిత్యంలో బీడ్; కీడ్మక్ అనే జంటకవులపేర్లు కనిపిస్తాయి. అయితే మన తెలుగు సాహిత్యపు విశిష్టత వేరు; మధ్య యుగంలోనే (16వ శతాబ్దం) కాకుండా ఆధునిక యుగంలో కూడా (19, 20 శతాబ్దాలు) మనకు జంటకవులున్నారు. మొట్టమొదటి జంట 16వ శతాబ్దంలోని నంది మల్లయ్య, ఘంట సింగన్న, వీరిద్దరు వరాహ పురాణం పద్యకావ్యంగా రచించి విజయనగర సామ్రాజ్యాధీశుడైన కృష్ణదేవరాయల తండ్రియైన తుళువ నరసా నాయకునికి అంకితం చేశారు. ఆధునిక యుగపు తెలుగు సాహిత్యంలో మనకు చాలామంది జంటకవులున్నారు. వారిలో ముఖ్యులు - తిరుపతి వేంకటకవులు, రామకృష్ణకవులు, కొప్పరపు సోదర కవులు, దేవులపల్లి సోదర కవులు, శేషాద్రి రమణ కవులు, వేంకట పార్వతీశ్వర కవులు, పింగళి - కాటూరి కవులు. మొదటి అయిదు జంటలూ తమ అపార పాండిత్యానికి కవితాద్వంద్వ యుద్ధాలలో ఆశుకవిత్వావధానాలకు పేరుపడి, విద్వత్సభా పూజ్యులూ. జనరంజకులూ అనిపించుకున్నవారే కాని, కావ్యనాటకాది గ్రంథ రచన విస్తృతంగా సాగించినవారు వారిలో ఏకొందరో మాత్రమే అయితే, చిట్టచివరి రెండు జంటలలోని కవులు మాత్రము సలక్షణ పద్యకావ్య రచనము వివిధ విషయ శీర్షికలపైని విస్తృత ఖండ కావ్యరచనము - చేసినది పరిమితమే అయినా, వారి ఇతివృత్తపు ఎంపికా, కవితా శిల్ప ప్రమాణాల ఔన్నత్యమూ, పూర్వాంధ్ర మహాకవులు ఒరవడుల నుండి పుణికి పుచ్చుకున్న లక్ష్య ప్రాయమైన శైలీ మున్నగు సుగుణాల వల్ల అగ్రశ్రేణి గౌరవాన్నీ, పాఠకుల ఆదరాభిమానాలనూ చూరగొన్నవారు.



### అనుబంధం - 7

# జంట కవుల 'ఏకాంతసేవ'

**- నండూరి పార్థసారథి**

ఇరవయ్యో శతాబ్దపు పూర్వార్ధంలో తెలుగు సాహిత్యరంగాన్ని విశేషంగా ప్రభావితం చేసినవారు వేంకటపార్వతీశ్వర కవులుగా ప్రసిద్ధులైన కీర్తిశేషులు బాలాంత్రపు వేంకటరావు గారు, వోలేటి పార్వతీశంగారు. పిఠాపురానికి చెందిన ఈ జంటకవులు ప్రాచీన - నవీనయుగ సంధిలోనివారు. వందేళ్ళ క్రిందట 1903లో ప్రారంభమైన వారి ఉమ్మడి సాహితీ వ్యవసాయం అర్థశతాబ్ది కాలం నిర్విరామంగా సాగింది. పద్యకావ్యాలు, ఖండకావ్యాలు, శతకాలు, నాటకాలు, నవలలు - యిలా ఎన్నో రకాల గ్రంథాలు శతాధికంగా వారు రచించారు. వారి నవలల్లో కొన్ని ఆంగ్ల, వంగ, కన్నడ నవలల అనువాదాలు, లేదా అనుసరణలు. పెక్కు అపరాధ పరిశోధక నవలలు సైతం వారు రచించారు. తెలుగు పాఠకులకు బహుశా మొట్టమొదటిసారిగా అపరాధ పరిశోధక నవలలు పరిచయం చేసింది వారేనేమో. ఆనాటి యువ రచయితలెందరికో వారు మార్గదర్శకులయ్యారు.

వేంకటరావుగారు 1881లో జన్మించి తొంభై రెండేళ్ళు జీవించి 1972లో అస్తమించారు. పార్వతీశంగారు 1882లో జన్మించి 1955లో తమ 73వ యేట స్వర్గస్థులయ్యారు. ఆ తరువాత వేంకటరావుగారు ఏకాకిగా సాహితీ వ్యాసంగం సాగించారు.

1911లో వారిద్దరూ 'ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాల'ను స్థాపించి 1942 వరకు తమవి, ఇతరులవి దాదాపు 200పైగా నవలలు ప్రచురించారు. ఒక్క ఊపులో ఆది నుంచి అంతం వరకు చదివించగల శక్తి వారి నవలలకు వుండేది. తెలుగువారిలో పుస్తక పఠనాశక్తి పెంపొందించడానికి అప్పట్లో అంత సుదీర్ఘకాలం అంతటి కృషి సాగించినవారు లేరని చెప్పవచ్చు.

వేంకట పార్వతీశ్వరులు సంస్కృతాంధ్ర భాషా సాహిత్యాలతోపాటు ఆంగ్ల, వంగ సాహిత్యాలను కూడా అధ్యయనం చేశారు. వాటిని తమ రచనల ద్వారా తెలుగు వారికి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ekanta+Seva**

* * *